RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 గురువారం18 జులై 2024 పేజీలు : 6 | Digital Edition

## ముగిసిన చంద్రబాబు ఢిల్లీ పర్యటన..



మన సాక్షి గొంతుక డెస్క్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన ముగిసింది. మంగళవారం కేంద్ర హెూంమంత్రి అమిత్షాతో సమావేశమై విభజన సమస్యలు, ఏపీ ఆర్థిక పరిస్థితిపై చంద్రబాబు చర్చించారు. ఈరోజు తొలి ఏకాదశి కావడంతో ఢిల్లీలోని తన ఇంట్లో పూజలు నిర్వహించారు. ఆ తర్వాత చంద్రబాబు ఢిల్లీ నుంచి విజయవాడకు చేరుకున్నారు...మంగళవారం ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాతో రాత్రి భేటీ అయ్యారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం సహకారం సహా ప్రాజెక్టు నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం ఖర్చుపెట్టిన బకాయిలు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు.. అమిత్ షాను కోరారు. అలాగే విభజన చట్టంలోని పెండింగ్ అంశాలపైనా చంద్రబాబు, అమిత్ షా భేటీలో చర్చించారు.ఈ విషయాలను చంద్రబాబు అధికారికంగా స్పందించారు. ఎక్స్ వేదికగా ఈ వివరించారు. అమిత్షాతో జరిగిన భేటీ వివరాలను చంద్రబాబు వెల్లడించారు. ఏపీ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను, విడుదల చేసిన నాలుగు శ్వేతపత్రాలపై చర్చించినట్టు ఈ సందర్భంగా చంద్రబాబు ప్రస్తావించారు. గత ప్రభుత్వ అసమర్థత, నిర్వహణా లోపం, అవినీతి వల్ల ఆంధ్రప్రదేశ్కు తీరని నష్టం వాటిల్లిందన్నారు. కేంద్రంతో కలిసి ఏపీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని చందబాబు చెప్పుకొచ్చారు.

## రేవంత్ రెడ్డిని మెచ్చుకున్న వెంకయ్య నాయుడు




మన సాక్షి గొంతుక డెస్క్

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిని మెచ్చుకున్నారు. రైతు రుణమాఫీ మార్గదర్శకాలకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను స్వచ్ఛమైన తెలుగులో జారీ చేయడటం పట్ల వెంకయ్య నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ.. ఎక్స్ వేదికగా అభినందనలు తెలియజేశారు. మాజీ ఉప రాష్ట్రపతి పోస్ట్ పై స్పందించిన రేవంత్ రెడ్డి వెంకయ్య నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వులు తొలిసారి తెలుగులో జారీ చేయడం చాలాసంతోషకరం. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉత్తర్వులు సహాపరిపాలనకు సంబంధించిన అంశాలు తెలుగులో జారీచేయాలని నేను ఎప్పటినుంచో సూచిస్తూనే ఉన్నాను. తెలంగాణప్రభుత్వం తొలిసారి తెలుగులో, అందులోనూ రైతుల రుణమాఫీమార్గదర్శకాలపై తెలుగులో ఉత్తర్వులు జారీ చేయడంఅభినందనీయం. ప్రజల కోసమే పరిపాలన అయినప్పుడువారికి సులువుగా.అర్థమయ్యే భాషలోనే ప్రభుత్వ ఉత్తర్వులు,పరిపాలనకు సంబంధించి ఇతర సమాచారం ఉండాలని నేనుఎప్పటినుంచో చెబుతున్నాను. ప్రజల సౌలభ్యానికిప్రాధాన్యమిస్తూ తెలుగులో ఉత్తర్వులు జారీ చేసినందుకుతెలంగాణ ప్రభుత్వానికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీరేవంత్ రెడ్డి కి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఢిల్లీకి పోవుడు వచ్చుడు తప్ప చేసింది ఏమీ లేదు

### ఎపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

మన సాక్షి గొంతుక డెస్క్



ఎపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి ఏపీలోని కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు పై విమర్శలు గుప్పించారు. ఆయన పర్యటనలపై వ్యంగ్యాస్త్రాలు చేశారు.అయిననూ పోయి రావలె హస్తినకు' అన్నట్లుంది చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు ఉన్నాయని విమర్శలు ఎక్కుపెట్టారు. .ఎన్డీఏ కూటమిలో పెద్దన్న పాత్రగా, ఢిల్లీలో చక్రం తిప్పాల్సిన మీరు... ఢిల్లీ చుట్టూ ఎందుకు చక్కర్లు కొడుతున్నట్లు..? ముక్కుపిండి విభజన సమస్యలపై పట్టుబట్టాల్సింది పోయి బీజేపీ పెద్దలకు జీ హుజూర్ అంటూ సలాంలు ఎందుకు కొడుతున్నట్లు ? కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి సర్కార్ ఏర్పడి నెల రోజులు దాటినా.. మోడీతో గానీ,ఇతర మంత్రులతో గానీ ఒక్క హామీ మీద ఎందుకు ప్రకటన చేయించలేక పోయారు? అంటూ చంద్రబాబుపై వైఎస్ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.అంతేగాక, 'గెలిచిన రోజు నుంచి నాలుగు సార్లు ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్ర ప్రయోజనాలపై ఒక్క ప్రకటన అయినా వచ్చిందా ? విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉండదు అని కేంద్ర పెద్దలతో చెప్పించ గలిగారా ? పోలవరం ప్రాజెక్ట్ కి నిధులపై స్పష్టత ఇచ్చారా ? రాజధాని నిర్మాణం పై కేంద్రం ఇచ్చే సహాయం ఏంటో చెప్పగలిగారా ?' అంటూ చంద్రబాబును నిలదీశారు.

## 3 విడతల్లో రుణమాఫీ పూర్తి చేస్తాం

### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



మన సాక్షి గొంతుక డెస్క్

ఆగస్టులోపే 3 విడతల్లో రుణమాఫీ పూర్తి చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం 4 గంటలకు రుణమాఫీ నిధులు విడుదల చేస్తామని చెప్పారు. తొలి విడతగా రూ. లక్ష వరకు ఉన్న రైతు రుణాలకు నిధుల విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరులోపు రూ. 1. 5లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తామన్నారు. ఆగస్టులో రూ. 2లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తామని సీఎం వివరించారు.ప్రజాభవన్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలతో సీఎం రేవంత్రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. " ఆగస్టు 15లోగా 66 రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పాం. ఆర్థిక నిపుణులు కూడా రుణమాఫీ కష్టమని చెప్పారు. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్ రూ. 28వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారు. రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. ఆయన మాట ఇచ్చారంటే అది చేసి తీరుతారన్న నమ్మకం కలిగించడం మన బాధ్యత. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం అని అన్నారు.ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలి. వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్ను దేశం అనుసరించేలా ఉండాలి. నా జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు. గురువారం సాయంత్రం 4గంటలకు రూ. లక్ష వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తున్నాం. రూ. 7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళతాయి. నెలాఖరులోగా రూ. లక్షన్నర వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తాం. ఆగస్టులోగా రూ. 2లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేసి ఆ ప్రక్రియను పూర్తి చేస్తాం. రుణమాఫీ పేరుతో కేసీఆర్ లాగా మాటలు చెప్పి రైతులను మభ్యపెట్టడం లేదు. రైతు రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. అందుకే ఏక మొత్తంలో రూ. 2లక్షల రుణమాఫీ పూర్తి చేస్తున్నాం. రైతు ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకే రుణమాఫీ. మనం చేస్తున్న మంచి పనిని ప్రజలకు వివరించండి.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నారా లోకేష్..

### మన సాక్షి గొంతుక డెస్క్



కువైట్లో వేధింపులకు గురై దుర్భర జీవితం గడుపుతున్నానంటూ ఓ తెలుగు కార్మికుడు సోషల్ మీడియాలో పెట్టిన వీడియోపై స్పందించిన మంత్రి నారా లోకేష్.. ఎట్టకేలకు తన మాటను నెలబెట్టుకున్నారు. ఏపీ ప్రభుత్వం చొరవతో కువైట్లో చిక్కుకున్న అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురం మండలం చింతపర్తి గ్రామానికి చెందిన శివ కువైట్ నుంచి తన స్వగ్రామానికి చేరుకున్నారు. తనకు సాయం చేయకపోతే చావే దిక్కంటూ బాధితుడు సామాజిక మాధ్యమంలో వీడియో పోస్ట్ చేసిన విషయం విదితమే. నెల రోజుల ముందు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏజెంట్ సాయంతో కువైట్ వెళ్లిన శివను అక్కడ పని పేరుతో హింసకు గురి చేశారు. దీంతో తనను కాపాడాలని, లేకపోతే మరణమే శరణ్యం అని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. ఈ పోస్టు మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఎంబసీని సంప్రదించి శివను ఇండియాకు రప్పిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం శివను ఇండియాకు రప్పించేలా ఏర్పాట్లు చేయడంతో సురక్షితంగా సొంత గ్రామానికి చేరుకున్నాడు. శివ సేఫ్ ఇంటికి చేరడంతో కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నారా లోకేష్, చంద్రబాబు, పవన్కు శివ, అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. శివ సురక్షితంగా ఇండియాకు చేరుకోవడంపై మంత్రి నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా స్పందించారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలు.. మాజీలు అయ్యే వరకు నిద్రపోము

### మాజీ మంత్రి హరీష్ రావు



మన సాక్షి గొంతుక డెస్క్

పార్టీ మారిన ఎమ్మెల్యేలు.. మాజీలుఅయ్యేవరకు నిద్రపోమని మాజీ మంత్రి హరీష్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పటాన్చెరు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ.. "సుప్రీంకోర్టులో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై పోరాడుతాం. పార్టీ మారిన ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో ఉప ఎన్నిక వస్తుంది. 2001లో తెలంగాణ ఉద్యమం పిడికెడు మందితో ప్రారంభం అయ్యింది. కేసీఆర్ ఒక్కడే 14 ఏళ్ళు పోరాడి రాదని అనుకున్న తెలంగాణని తెచ్చి చూపించారు. అలా ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా రానున్న రోజుల్లో మనదే అధికారం" అంటూ కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపే ప్రయత్నం చేశారు.

# పేదప్రజల పాలిట సీఎం సహాయనిధి వరం

### చెక్కులను అందజేసిన ఎమ్మెల్యేబండ్ల కృష్ణమోహన్ రెడ్డి

మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో



మల్దకల్ మండలంలోని వివిధ గ్రామలకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను గద్వాల జిల్లా కేంద్రంలో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.మల్దకల్ మండలానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు 5,11,000 (5 లక్షల 11 వేల రూపాయలు) మంజూరైనది,బీసన్నా గౌడ్ తండ్రి సవారన్న గౌడ్ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును. ఆంజనేయులు తండ్రి హనుమంతు కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.శ్రీకాంత్ రెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.విక్రమ్ తండ్రి నర్సింహులు కు (చికిత్స) నిమిత్తం 45000 రూపాయల చెక్కును.మహేశ్వరీ, నర్సింహులు కు (చికిత్స) నిమిత్తం 37500 రూపాయల చెక్కును.లక్మి కాంత రెడ్డి తండ్రి తిమ్మా రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 33000 రూపాయల చెక్కును.తిరుమల్ తండ్రి తిమ్మప్ప కు (చికిత్స) నిమిత్తం 32500 రూపాయల చెక్కును.శ్రీకాంత్ రెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 285) అందరికీ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, వారికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి జన్మదినం సందర్బంగా

### మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామీ ని దర్శించుకున్న పీవీఆర్ దంపతులు.



మన సాక్షి గొంతుక /జులై 17/రంగారెడ్డి జిల్లా బ్యూరో

:తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి జన్మదినం సందర్బంగా విష్ణువర్ధన్ రెడ్డి దంపతులు మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకోవడం జరిగిందని మీడియాకు తెలిపారు.

# ఆపద్బాంధవుడులా ఆదుకుంటున్న కోడూరు శివకుమార్ గౌడ్ .



మనసాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోన కొన్నే గ్రామంలో బండారు అజయ్ ఆనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి వారి కుటుంబానికి అండగా ఉంటాను అని భరోసనిచ్చి అంత్యక్రియల గాను 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ఈ కార్యక్రమంలో భద్రయ్య, శ్రీకాంత్ కురాము ,కనకయ్య, పాసికంటి శ్రీశైలం, కుందారపు దశరథ ఎండి, ఇమ్రాన్, పసుల రమేష్, యం బాలస్వామి, నగేష్, తేలు వెంకటేష్, అంబాలా అంజయ్య, దాసారం కరుణాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.

మనసాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనగారం గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశిని పురస్కరించుకొని, శివునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ,కొత్తపెల్లి రాజయ్య, దొంతుల శ్రీధర్, గాడి రమేష్, కొల్లనర్సిరెడ్డి తో కలిసి పూజారి జంగిలి ఆంజనేయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఏకాదశి ప్రారంభంతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సిద్దేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్ ఆరేళ్ల భాస్కర్, పల్లపు రామకృష్ణ, రా పెల్లి జనార్ధన్,బత్తిని బాల మల్లయ్య, నూకల రమేష్ రెడ్డి, ఇజ్జగిరి నారాయణ, కారోబర్ శ్రీనివాస్, సవాద్ మల్లారెడ్డి, ఇజ్జగిరి కిష్టయ్య, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.





# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జంగిటి విద్యానాథ్ .

మనస్సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనికొన్నే గ్రామానికి చెందిన బండారి అజయ్ అనే యువకుడు అనారోగ్యంతో మృతి చెందడం తో డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ 5000 రూపాయల ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు గుత్తి సిద్దిరాములు,మాజీ సర్పంచ్ వేముల వెంకట్, సీనియర్ నాయకులు తాటికొండ నర్సింహా చారీ, పిట్టల ఇస్తారీ, ఉపాధ్యక్షుడు కొంక కనకరాజు, యూత్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, పిట్టల బిక్షపతి, బద్రి, రమేష్ రెడ్డి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరం

### -ఎన్ ఎస్ ఫ్ ప్రసిడెంట్ జుమ్మిడి గోపాల్, జేవీఎస్ సెక్రటరీ చేరాల వంశీ

మన సాక్షి గొంతుక , జూలై 17. (చెన్నూర్)

మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్,బస్టాండ్ సమీపంలో యాచకులకు తొలి ఏకాదశి సందర్భంగా నేతకని స్టూడెంట్ ఫెడరేషన్ మరియు జాతీయ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... తొలి ఏకాదశి సందర్భంగా ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కలకాలం సుఖంగా ఉండాలని, రైతులకు సకాలంలో వర్షాలు పడి పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు, విద్యార్థిని విద్యార్థులు తమ అనుకున్న రంగాల్లో వారు అనుకున్న స్థాయిలో ఉండాలని కోరుకుంటున్నామని, తొలి ఏకాదశి పండుగ రోజు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరు కూడా తమ తమ పుట్టినరోజులు, పెళ్లి రోజులు తదితర వేడుకల్లో ఇలా యాచకులకు అన్నదానం చేయాలని సూచించారు, తమ తమ వీలున్న సమయంప్పుడల్లా ఎవరికో ఒకరికి ఈ సమాజంలో పుట్టినందుకు సహాయం చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జూమ్మిడి గోపాల్, జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ పాల్గొన్నారు.



# గంజాయి అమ్ముతున్న మహిళను
## అరెస్టు చేసిన మందమర్రి పోలీసులు

మన సాక్షి గొంతుక, జులై 17. (చెన్నూర్)



గుట్టుచప్పుడు కాకుండా మందమర్రి. పట్టణం లో గంజాయి అమ్ముతున్న. చెంచు కాలనీకి చెందిన గుర్రాల అనిత. అనే మహిళను బుధవారం మందమర్రి పోలీసులు అరెస్టు చేశారు. బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మందమర్రి పట్టణం విద్యానగర్. కు చెందిన గుర్రాల అనిత అనే మహిళ తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆశతో ప్రభుత్వ నిషేధిత గంజాయని విక్రయించాలని నిర్ణయించుకొని, మక్కల గంగాధర్, నివాసం విద్యానగర్ మందమర్రి అనే యువకుడుకి కొంత డబ్బు ఇచ్చి గంజాయి తీసుకురమ్మని చెప్పగా, అతను చంద్రపూర్ కి వెళ్లి రెండు కిలోల గంజాయి తీసుకువచ్చి అనితకి ఇచ్చాడు. అనిత ఆమె దగ్గరికి వచ్చే కొంతమంది గుర్తు తెలియని వినియోగదారులకి ఒక్కొక్క ప్యాకెట్ 300 రూపాయల చొప్పున అమ్మి లాభాలు పొందేది. ఈరోజు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు గుర్రాల అనిత నివాసం యొక్క పరిసర ప్రాంతాలలో తనిఖీ చేయగా ఆమె వద్ద ఒక 1 కిలో 100 గ్రాముల గంజాయి లభించింది. అట్టి గంజాయిని స్వాధీన పరచుకొని గుర్రాల అనిత.ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం అయినది. బెల్లంపల్లి సబ్ డివిజన్ ప్రజలకు తెలియజేయునది. ఏమనగా ప్రభుత్వ నిషేదిత గంజాయిని అమ్మిన కొన్న సేవించిన మరియు రవాణా చేసిన వారి పైన కఠినమైన చర్యలు తీసుకొని, వారిని జైలుకు పంపడం జరుగుతుంది. మరియు వారి పైన షీట్ కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని బెల్లంపల్లి ఏసిపి. రవికుమార్ హెచ్చరించారు. మంచిర్యాల డిసిపి సూచన మేరకు ఏసిపి. బెల్లంపల్లి. ఆధ్వర్యంలో నేరస్థురాలుని మరియు గంజాయిని పట్టుకున్న సీఐ.శశిధర్ రెడ్డి. మందమర్రి, ఎస్ రాజశేఖర్ ఎస్ఐ మందమర్రి, హెడ్ కానిస్టేబుల్ రాము, మహిళ హెడ్ కానిస్టేబుల్ పద్మ, హెూంగార్డ్ ఆఫీసర్ ఉమా .లను రామగుండం గౌరవ సిపి, ఎం. శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి అభినందించినారు.

# భారతీయ ప్రతిభ సేవ రత్న నేషనల్ పురస్కారం అవార్డు అందుకున్న
## బూరాడ బాలకృష్ణ

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా

రామంతపూర్ సాయి కృష్ణ కాలనీకి చెందిన సామాజికవేత భూరాడ బాలకృష్ణ నిరుపేదలకు మహిళలకు వృద్ధులకు వికలాంగులకు కరోనా సమయంలో అందించిన సేవలతో పాటు వారికి ఆసరా పింఛన్లు అందే విధంగా కృషి చేశారు అదేవిధంగా స్వచ్ఛంద సంస్థతో పాటు కలిసి అనేక సేవలు కృషి చేశారు అదేవిధంగా కాలనీ సమస్యలను అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ విషయంలో ఎంతో కష్టపడి ఎమ్మెల్యే దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యని పరిష్కరించే విధంగా కృషి చేసినందుకు భారతీయ ప్రతిభ సేవ రత్న నేషనల్ అవార్డు బోరాడ బాలకృష్ణ గారికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి సురేష్ బాబు ఎమ్మెల్సీ మల్లన్న అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఐటి శాఖ మంత్రి మాట్లాడుతూ బాలకృష్ణ స్వచ్ఛంద సంస్థలతో నిరుపేదలకు వృద్ధులకు కాలనీ సమస్యల పైన సేవలు సహాయము ప్రశంసనీయం అన్నారు





**మండలంలోని పెంబర్తి గ్రామంలో వినాయక మోటార్స్ ప్రొప్రైటర్ ఇట్టబోయిన నరేష్ పుట్టినరోజు సంధర్భంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ పుట్టినరోజు వేడుకల్లో బాల్దె మహేష్,మల్లపురం మహేష్, బూర్గుల శంకర్,బాల్దె కుమార్,మేదరి గణేష్,గండికోట మధు,తదితరులు పాల్గొన్నారు.**

మన సాక్షి గొంతుక/జనగామ రూరల్:



# ఘనంగా మొహరం వేడుకలు..

మన సాక్షి గొంతుక/ మల్లంపేట్/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెళ్లిమెల్లి సురేష్..


కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మల్లంపేట గ్రామంలో మొహరం వేడుకలు ఘనంగా జరిగాయి. కుల మతాలకు అతీతంగా ముస్లింలు హిందువులు మల్లంపేట గ్రామ ప్రజలు ఉత్సాహంగా డాన్సులు కొలహాలతో మరియు స్థానిక బిజెపి నేత మల్లంపేట అంజన్న మరియు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు షామీర్పేట హనుమంతరావు హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదంతో ఆటపాటతో పాటు తీన్మార్ స్టెప్పులకు డాన్సులు వేసి కార్యక్రమాన్ని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కొంద శ్రీకాంత్,అరుణ్ కుమార్, గండిగూడెం నవీన్, ఎం.కృష్ణ, బి.శ్రీనివాస్ గౌడ్, అరవింద్, మల్లంపేట్ గ్రామ ప్రజలు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు..





# నేడు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి
## పాలభిషేక కార్యక్రమం

### బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ బచ్చన్నపేట మండలం

ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రైతులకు రెండు లక్షల రుణమాఫీ హామీ మేరకు నేడు మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ మధ్యాహ్నం 3 గంటలకు బచ్చన్నపేట చౌరస్తా నుండి రైతు వేదిక వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా బచన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు,ప్రస్తుత మరియు మాజీ జడ్పిటిసిలు, పిఎసిఎస్ ఛైర్మెన్, డైరక్టర్,ఎంపీపీ, ఎంపిటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ లు , ప్రజాప్రతినిధులు ,మహిళా కాంగ్రెస్, కిసాన్ సెల్,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, సోషల్ మీడియా,మైనార్టీ, ఓబీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కోరారు.

# బోనమెత్తిన మంత్రి సురేఖ

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ బోనం ఎత్తారు. నేడు తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ పరిధిలోని కాశిబుగ్గలో గల బీరన్న దేవాలయాన్ని ఈరోజు మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి బోనమెత్తుకొని, సందడి చేశారు. స్థానిక నాయకులు, కార్య కర్తలు వారికి ఘనంగా స్వాగతం పలికారు.

